నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ రీజియన్

గురువారం | డిసెంబర్ 28,2023 | www.navatelangana.com

ప్రజాపాలన పై అవగాహనా సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6 తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంపై బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి, ఎంపీఓ అనురాధాదేవి, తహసీల్దార్ అంజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చౌటుప్పల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

డీఈవో యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశానుసారం 67 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడలు నాగర్ కర్నూలు జిల్లాలో నిర్వహించబోయే మాల్కంబు పోటీలకు ప్రాతినిధ్యం చేయుటకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి(సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ)14, 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు, మాల్కంబు ఉమ్మడి జిల్లా స్థాయి సెలక్షన్స్ ఈనెల 28వ తేదీన ఉదయం 9 గంటలకు చౌటుప్పల్‌లోని ట్రినిటీ హైస్కూల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు బోనఫైడ్, ఇంటర్ చదివే వారైతే బోనఫైడ్‌తో పాటు పదో తరగతి మార్కులు జాబితాతో హాజరు కావలసిందిగా, పూర్తి వివరాలకు ఎం గోపాల్ ట్రినిటీ హైస్కూల్ పీఈటీ 9640099493 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ కె.స్టాలిన్‌బాబు కోరారు.

మిల్లర్లపై కొరడా

- కలెక్టర్ ఆదేశాలతో రామ్ లక్ష్మణ్,పరమేశ్వరి, సుమాంజలి రైస్ మిల్లుపై అధికారుల దాడులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండలో రైస్ మిల్లర్ల అధికారులపై దాడులు మొదలైయ్యాయి. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజాపాలన సన్నాహక సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన విధంగా పీడీఎస్ బియ్యం సరఫరా చేసే మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అలా చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటాం అని చెప్పిన 24 గంటలు గడవక ముందే నల్లగొండలోని మిర్యాలగూడ బైపాస్‌లో ఉన్న రామ్ లక్ష్మణ్,పారబాయిల్డ్ రైస్ మిల్లు,పరమేశ్వరి, సుమాంజలి మిల్లుల్లో దాడులు జరిగాయి. ఆ మిల్లులకు సంబంధించిన గోడాన్లలో మంగళవారం రాత్రి 10 గంటల నుంచి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్

సివిల్ సప్లయ్ టీం, నల్లగొండ టాస్క్ ఫోర్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్, లీగల్ మెట్రాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు టూ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం పానగల్లులోని రాం లక్ష్మణ్ రైస్ మిల్లులో దాడులు కొనసాగుతున్నాయి. అలాగే దానికి సంబంధించిన ఏఎంసీ తిప్పర్తి గోదాం ఒకటి, ఏఎంసీ తిప్పర్తి గోదాం 2, అర్జాల బావి గోదాం 5, మర్రిగూడా గోదాంలలో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. 2022 నుంచి 2023 వరకు ఖరీఫ్, అలాగే రబికి సంబంధించిన సీఎంఆర్ బియ్యంకు సంబంధించిన లెక్కలు, స్టాక్ వివరాలు పరిశీలిస్తూ మిల్లులోని పలు ఫైల్స్‌ను తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీలు శుక్రవారం వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ తనిఖీలు నామ మాత్రంగా కాకుండా చాలా ప్రణాళిక సిద్ధం చేసి జిల్లాలో అన్ని రైస్ మిల్లులలో త్వరగతిన లెక్కలు తేల్చే పనిలో సివిల్ సప్లయ్ అధికారులు ఉన్నారు. ఈ విషయంలో సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో ఉన్న ఉన్నత అధికారులతో మిల్లర్ల మీద దాడులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మిల్లు వారు ఏమైనా అవకతవకలు చేసారా లేదా అనేది త్వరలో తెలుస్తుంది.

పక్కాప్లాన్‌తో ప్రజాపాలనా

- 58 టీమ్స్ , 3425 కౌంటర్లు ఏర్పాటు
- అన్నికేంద్రాల్లోనూ మౌలికవసతులు ఏర్పాటు
- రేషన్‌కార్డు లేని వారూ దరఖాస్తులు అందజేయొచ్చు
- ఇన్‌చార్జి కలెక్టర్ ప్రియాంక



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ప్రజాపాలన పక్కా ప్రణాళికతో నిర్వహిస్తామని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదనవు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి ప్రజాపాలన నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి జనవరి 06.వరకు ప్రజా పాలన నిర్వహణ షెడ్యూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పక్కా ప్రణాళికతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు కార్యక్రమం నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. మొదట రోజు 116 గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అలాగే ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ప్రజాపాలనలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు అలాగే చేయూత పథకాలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.ముందుగా దరఖాస్తులను ఇప్పటికే అన్ని జి.పిలు, మున్సిపాలిటీలలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు ఎక్కడా ఇబ్బంది పడకుండా అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. గ్రామసభలు నిర్వహించిన రోజులబ్దిదారులు సమయానికి దరఖాస్తులు అందించకపోతే మరుసటి రోజుసంబంధిత గ్రామ పంచాయతీలో అందజేసి రశీదులు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.లబ్దిదారులు దరఖాస్తులతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పక జత చేయాలని రేషన్ కార్డు లేని వారి దరఖాస్తులు కూడా స్వీకరిస్తామని తెలిపారు.జిల్లాలో 475 జీపీలలో 247 సభ్యులతో 46 టీమ్స్ అలాగే 2581 కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిదంగా 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో 52 సభ్యులతో 12 టీమ్స్ అలాగే 844 కౌంటర్లు ఏర్పాటు చేశామని మొత్తం 616 జీపీ, మున్సిపాలిటీలలో వార్డులలో 299 సభ్యులతో 58 టీమ్స్, 3425 కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ జీపీలు,మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన గ్యాలరీలలో ప్రజలు ఇబ్బందిపడకుండా అన్ని చోట్లా పోలీసులను ఉంచి నిరంతర పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఆర్‌ఓ ఏ. రమేష్ కుమార్, డీఈ మల్లేశం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఆలేరును ముందుంచాలి

- ప్రజా పాలన విజయవంతంలో అధికారులదే కీలకపాత్ర
- నియోజకవర్గ రివ్యూ మీటింగ్‌లో బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఆలేరు నియోజకవర్గంను ముందు ఉంచాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు.బుధవారం ప్రజాపాలన విజయవంతం కోసం ఆలేరు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు ముఖ్య అధికారులతో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని 186 గ్రామపంచాయతీలో రెండు మున్సిపాలిటీలు ప్రజాపాలన విజయవంతం కావాలంటే అధికారులదే కీలకపాత్ర అన్నారు.అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఇంటి నుండి దరఖాస్తు తీసుకోవాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలకు ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకోవాలని వివరించారు.గ్రామ ప్రజలందరికీ తెలిసేలా దండోరా ద్వారా వివరించాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు .ఉమ్మడి జిల్లాలో ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని రెండు మున్సిపలిటీ చైర్మెన్‌లు ,కమిషనర్‌లు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర ముఖ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఉదయం పలు వార్డుల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.ముందుగా బీసీ కాలనీలోని సబ్ స్టేషన్ సందర్శించారు. అక్కడి ఏఈతో ఫోన్లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో పెద్ద మోరి వల్ల ప్రజలకు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. బీసీ కాలనీ లో ఉన్న పార్క్‌ను పరిశీలించారు. అక్కడ పలు పనులు నాణ్యతగా లేవని గమనించి, ఆ పనులను నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ లూస్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు, ప్రజల కోరిక మేరకు పెద్దమోరి క్లీన్ చేయాలని సూచించారు. ప్రజలందరూ గ్రామ సభల్లో పాల్గొనాలని తెలిపారు. అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీలకు అర్జీపెట్టుకోవాలని కోరారు.



పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన మార్గం

జిల్లా ఇన్‌చార్జి జడ్జి డి. దుర్గాప్రసాద్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 30న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి జిల్లా జడ్జి డి. దుర్గాప్రసాద్ వెల్లడించారు.బుధవారం నల్లగొండ జిల్లా కోర్టులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టులలో రాజీ కాదగిన కేసులు అన్నింటిని పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే పోలీసులు అడ్వకేట్లకు సమాచారం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా కుటుంబ తగాదాలు, క్రిమినల్, భూ సమస్యలు, వాహన ప్రమాదాలు, రుణాలు, మొదలగు వాటికి సంబంధించిన కేసులు అన్నింటిని ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. వీలున్నంతవరకు కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి తమ సమయాన్ని కోల్పోవడంతో పాటు ఖర్చుల రూపంలో ఆర్థిక భారం మోస్తున్నారు. దీనిని గ్రహించి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించేందుకు ఇది సరైన మార్గం అన్నారు.అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం వాహనాల పెండింగ్ చాలాన్ లపై రాయితీ కల్పిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 29 వేల 131 వాహన చలాన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. వారంతా చాలాన్ లు చెల్లించి రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి, డిఎస్పీలు శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి, తదితరులు పాల్గొన్నారు.

గుండాల మండల వాసికి సేవా రత్న అవార్డు

నవతెలంగాణ-గుండాల

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గుడ్ వే ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన జవ్వాజి మహేందర్‌కు రవీంద్ర భారతిలో సేవారత్న అవార్డు అందజేశారు. అనంతరం సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు షణ్ముఖరావు, మంగమ్మలు మహేందర్‌ని మేమెంటో, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జవ్వాజి మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం చేస్తున్న సేవలను గుర్తించి సంస్థ నాకు సేవారత్న అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని, ఇకముందు కూడా దివ్యాంగులకు అందు బాటులో ఉండి మరిన్ని సేవలందిస్తానని అన్నారు.



దివీస్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దివీస్ ఆధ్వర్యంలో జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు,పాదరక్షలు సర్పంచ్ బాతరాజు సత్యం మంగళవారం అందజేశారు. డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.దివిస్ వారి సహకారంతో సీసీ రోడ్ల,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,ఓవర్ హెడ్ ట్యాంక్,పాఠశాల,మహిళా మండలి భవనాలు దివీస్ వారి ఆధ్వర్యంలో నిర్మించడ మాకెంతో గర్వకార ణంగా ఉందని సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు ప్రసాద్,బి.బాలరాజు, శ్రీనివాస్ దివీస్ సిఎస్ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు



శాఖలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం రహదారి బంగ్లాలో పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ, రోడ్లు, భవనాలశాఖ అధికారులు, ఆర్టీసీ డిపోమేనేజర్‌లతో రివ్యూమీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖకు సంబంధించిన రివ్యూ నిర్వహించేటప్పుడు పూర్తివివరాలు అందించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా పారిశుధ్యపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. ఆర్టీసీ డిపోకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు.

విద్యార్థుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎస్‌ఎఫ్‌ఐ

- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

నవతెలంగాణ-రామన్నపేట



విద్యార్థుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎస్‌ఎఫ్‌ఐ అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యవిధానాన్ని తీసుకొచ్చి పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుందని ఆయన విమర్శించారు. ప్రవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ విద్యలో కాషాయికరణ పులిమి లౌకికత్వన్ని, శాస్త్రీయ ఆలోచనలని దెబ్బతిస్తుందని ఆయన ఆరోపించారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూసి ప్రభుత్వాన్ని కూలగొట్టుకుందని ఇటీవల ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రశ్న లేదని ఆయన హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు ఈ నెల 28, 29, 30ల్లో జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షులు మేకల జలేందర్, మండల నాయకులు పుట్టల ఉదయ్, కంబాల పల్లి సాయి కుమార్, మేకల శివ, కల్లూరి శివ, తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలు

- ఈనెల 30 నుండి 3రోజుల పాటు కొనసాగనున్న పోటీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ లో రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలను ఉమ్మడి నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా నెట్ బాల్ క్రీడా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు నాగార్జునసాగర్ హిల్ కాలనీ లోని సెయింట్ జోసెఫ్ పాఠశాల క్రీడా ప్రాంగణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6వ రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలను ఈనెల 30వ తేదీ నుండి మూడు రోజులు పాటు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 22 జిల్లాల నుండి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారన్నారు .సెయింట్ జోసెఫ్ పాఠశాల 1992- 1993 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఈ క్రీడా పోటీల నిర్వహణలో సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి నెట్ బాక్ క్రీడా పోటీలను మొదటిసారిగా నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్నామని మూడు రోజులు పాటు సుమారు 600 మంది విద్యార్థులతో నిర్వహించే ఈ క్రీడా పోటీలకు గాను క్రీడాభిమానులు, క్రీడాకారులను ప్రోత్సహించేవారు తమ సలహాలు సూచనలతో పాటు ఆర్థిక సహకారాలని అందించాలని కోరారు. ఈ క్రీడా పోటీలకు ఆర్థిక సహకారం అందించేవారు 9160494743 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ అన్నమ్మ సిస్టర్ ట్రీజ, సిస్టర్ క్లారా, రిటైర్డ్ పిఈటి అనురాధ, ఉపాధ్యాయులు శివకుమార్, పాఠశాల పూర్వ విద్యార్థులు రాజగోపాల్ రెడ్డి, కరుణాకర్, నినన్, విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

కొండెక్కిన కోడి గుడ్డు ధర..!

నవతెలంగాణ - నల్లగొండ టౌన్



ప్రతి రోజు ఆహారంలో గుడ్డు కచ్చితంగా తినడం మంచిదని నిపుణులు చెబుతుంటారు. ముఖ్యంగా ప్రోటీన్, ఇతర పోషకాలు ఇందులో మెండుగా ఉంటాయి. ఒక గుడ్డులో 75 కేలరీలు, 7 గ్రాముల ప్రోటీన్, 5 గ్రాముల కొవ్వు, 1. 6 గ్రాముల సంతృప్త కొవ్వు, ఐరన్, విటమిన్స్, ఖనిజాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. కాగా, ప్రస్తుతం కోడిగుడ్డు ధర కొండెక్కి కూర్చుంది. కొందామని షాపుకు వెళ్లిన వారు ధర చూసి నోరెళ్లబెడుతున్నారు. అయితే రోజుకో గుడ్డు తినే అలవాటు ఉన్నవారు వారంలో రెండు రోజులకోసారి తింటూ సరిపెట్టుకుంటున్నారు. 15 రోజుల క్రితం ఒక్క కోడిగుడ్డు ధర రూ.5 ఉండగా.. ప్రస్తుతం రూ.7 పలుకుతుంది. హోల్ సేల్ లో ఒక్కో కోడిగుడ్డు ధర రూ.5.80 లకు చేరింది.

కార్తీక మాసంలో కాస్త తక్కువగా ఉన్న కోడిగుడ్ల ధరలు, కార్తీక మాసం ముగియడంతో పెరిగాయి. వీటితో పాటు కోళ్ల దాణా ధరలు రెట్టింపు అవ్వడం కూడా గుడ్ల ధరలు పెరగడానికి కారణం అని వ్యాపారులు చెబుతున్నారు. ఇటు చికెన్ ధర కూడా పెరిగింది. కార్తీక మాసం సమయంలో కేజీ చికెన్ ధర రూ.170 నుంచి రూ.190 పలికితే ఇప్పుడు రూ.250కి చేరింది. అయితే దేశ వ్యాప్తంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కోడిగుడ్ల ఉత్పత్తి ఎక్కువ. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న గుడ్లలో 50 శాతం దిల్లీ, ముంబయి నగరాలతో పాటు ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. ధరలు పెరగడానికి ఇది కూడా ఒక కారణమని అంటున్నారు

'బడ్జెట్‌లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు, సహాయ కార్యదర్శి, బుర్రు అనిల్, కాసుల నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఎస్ఆర్, వీఆర్ జూనియర్ కళాశాలలో ఎస్‌ఎఫ్‌ఐ సభ్యత్వనమోదు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతం అవుతున్నదని పేర్కొన్నారు.సంక్షేమ వసతిగృహాలు గురుకులాలు, కేజీబీవీ విద్యార్థులు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.గత రాష్ట్రప్రభుత్వం మెస్‌చార్జీలు పెంచామని ప్రకటించినా అవి అమలు కావడంలేదన్నారు.గతేడాది కాలం నుండి హాస్టల్ మెస్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.పెండింగ్‌లో ఉన్న ఉన్న రూ. 772 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజ్, ఉపాధ్యక్షులు కంతి విక్రం, సభ్యులు ముప్ప రుతికేశ్వర్‌రెడ్డి, పుట్టల ఉదయ్, కాముని ప్రణయ్, కంతి రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

'గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-చివ్వెంల

ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎండబ్ల్యూఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం తుల్జారావుపేట గ్రామపంచాయతీని తహసీల్దార్ టీం స్పెషల్ ఆఫీసర్, డీఎండబ్ల్యూఓ జగదీశ్వర్‌రెడ్డి సందర్శించి మాట్లాడారు.గ్రామ సభలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ దొంగరి కోటేశ్వర్‌రావు,ఎంపీఓ గోపి, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రామారావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, వార్డు సభ్యులు భద్రమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని మామిళ్లమడవలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రామ ఏడవ వార్డ్ మెంబర్ ధరావత్ రమేష్ మరియు ధరావత్ నరేష్‌లు ఆ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జగన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సాంకేతికంగా ఓడినా నైతికంగా ఓడలేదు

- శాసనసభకు వెళ్లలేను తప్ప అన్ని సమస్యలు పరిష్కరిస్తా
- మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కులమత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించేందుకే ప్రజాపాలన సభలను నిర్వహిస్తుందని మాజీమంత్రి, కాంగ్రెస్‌నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన సభలపై కాంగ్రెస్ కౌన్సిలర్స్, పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జిలకు,నాయకులకు ,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మాట్లాడారు.ప్రజాపాలన సభల్లో ప్రజలకు నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు.సాంకేతికంగా ఓడిన నైతికంగా ఓడలేదని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్యారంటీల అమలులో భాగంగా ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రజా పాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని కార్యకర్తలు నాయకులు ప్రజలకు సలహాలు సూచనలు ఇచ్చి సహకరించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి విశేష స్పందన వస్తుందని 10 నిమిషాల్లో ప్రజల సమస్యను పరిష్కారం అవుతున్నాయని దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం ఐదేండ్లపాటు కొనసాగుతుందని తెలిపారు.మన జిల్లాకు వేరే జిల్లాల మంత్రులు ఇన్చార్జులుగా ఉన్నారని ప్రతి రెండు నెలలకు ఒకసారి మంత్రులను, సంవత్సరానికి ఒకసారి ముఖ్యమంత్రిని తీసుకువచ్చి సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రాజెక్టులపై ప్రణాళికలు తయారు చేస్తున్నామని మూసి, ఎస్సారెస్పీ లైనింగ్ చేసే పనులు అంచలంచెలుగా పూర్తి చేయనున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీ పదవులు ముగిస్తున్నాయనీ త్వరలో ఎన్నికలు వస్తాయని వందకు వంద శాతం గెలిచే ప్రయత్నం చేయాలన్నారు. ప్రజా పాలనలో మనమంతా భాగస్వాములమై అర్హులకు పథకాలు అందిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే వీలు ఉంటుందన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఏమి చేయడని, ఆయన అవినీతి అక్రమాలపై విచారణ చేయిస్తానని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ,రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలంరాజేశ్వరరావు, కౌన్సిలర్లు కక్కిరేణి శీనివాస్, బైరు శైలేందర్,నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కోతి లక్ష్మారెడ్డి హార్ట్‌ఎటాక్‌తో మృతి చెందడం పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం లక్ష్మారెడ్డి మృతి చెందగా మృతదేహాన్ని ఆయన సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.కోతి లక్ష్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు లోటన్నారు.పార్టీ ఎదుగుదల కోసం నిరంతరం గ్రామంలో కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి,వేల్పుల వెంకన్న,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరెఅప్పయ్య, శాఖ కార్యదర్శి బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య ,గోలి భాగ్యమ్మ,మూల విజయరెడ్డి పాల్గొన్నారు.



మండలవ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణహుజూర్‌నగర్‌రూరల్

మండలవ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ కోరారు.మండలకేంద్రం అమరవీరుల స్మారక భవనంలో బుధవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశం నూకల లక్ష్మీనరసింహా అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం హుజూర్‌నగర్ వెళ్తుంటారన్నారు.వారికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణప్రాంతాలకు బస్సు సౌకర్యాలను రద్దు చేసిందని తెలిపారు.20 ఏండ్ల కిందటితో పోలిస్తే అప్పుడు బస్సు సౌకర్యాలు బాగా ఉన్నాయని, హుజూర్‌నగర్ మండలంలో అన్ని గ్రామాలకు కోదాడ డిపో వారు బస్సులు నడిపారని ఇప్పుడు ఎత్తివేశారని విమర్శించారు. కొత్తగా అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పేరు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించటం హర్షణీయమని దానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగపడాలంటే కోదాడ నుండి యాతవాకిళ్లకు ఐదు ట్రిప్పులు బస్సు నడిపేవారని, అదేవిధంగా బస్సులు నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మహాలక్ష్మీ పథకం అమలు ద్వారా ఆటో కార్మికులు నష్టపోతున్నందున వారికి కూడా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఉపాధి అవకాశాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, చందాల భిక్షం, సిద్దిల వెంకటయ్య, నెట్టే వెంకటేశ్వర్లు, మాదూరి నర్సింహాచారి పాల్గొన్నారు.



కోర్టు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోర్టు నూతనభవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు.బుధవారం కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆమెనివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కోర్టు నూతన భవన నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్‌నాయుడు, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,పగడాల. రామచంద్రారెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్, సీతారామరాజు, పాష, శ్రీధర్, చలం తదితరులు పాల్గొన్నారు.



లునా రెస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కు ఆకుల మోహన్ సాయి ఎంపిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

లునారెస్ అనలాగ్ ఆస్ట్రోనాట్ మిషన్‌కు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఆకుల శ్రీనివాస్ నాగజ్యోతి కుమారుడు ఆకుల మోహన సాయి భారతదేశం నుండి రెండవసారి ఎంపికయ్యారు.13-3- 2024 నుండి 30-3-2024 వరకు పోలాండ్ దేశానికి చెందిన పైలా అనే ప్రదేశంలో ఈ మిషన్ జరగనుంది.లునారస్ రీసెర్చ్ స్టేషన్ అనేది క్రూడ స్పేస్ మిషన్ కోసం తయారు చేయబడింది.ఈ స్టేషన్ పోలాండ్‌లోని పోస్ట్ మిలిటరీ విమానాశ్రయంలో ఉంది స్టేషన్‌లో ఆరుగురు సిబ్బంది కోసం లునారస్ మూన్, మార్స్ రెండు వారాల మిషన్ నిర్వహించబడుతుంది.దీర్ఘకాలిక అదనపు భూగోళ మానవ ఉనికి యొక్క ప్రభావం పై సంక్లిష్ట పరిశోధన కోసం, ఇతర మౌలిక సదుపాయాలను అందిస్తుంది. అనలాగ్ వ్యోమగాములు బాహ్య ప్రపంచంలో నుండి పూర్తిగా వేరు చేయబడతారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చాంబర్ లోపల 15 రోజులపాటు వారి శారీరక ధర్మ మనస్తత్వశాస్త్రం,సాంకేతికత పరీక్షలను నిశితంగా పరిశీలిస్తారు.మోహన్‌సాయి ప్రస్తుతం ముంబాయిలోని ఆమిటి యూనివర్సిటీలో ఆస్ట్రోబయాలజీ అండ్ స్పేస్ సైన్స్ విద్యను అభ్యసిస్తున్నారు.భారతదేశంలో ఈ కోర్సును 2023లో ప్రవేశపెట్టారు.ఈ బ్యాచ్‌కి చెందిన 9 మంది విద్యార్థులలో తెలంగాణకు చెందిన మోహన సాయి ఎంపికయ్యారు.తాను తెలంగాణకు చెందిన మొదటి ఆస్ట్రోబయాలజీ విద్యార్థిని అని తెలిపారు .మోహనసాయి ఎంపిక పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.



ప్రజలకు చేరువగా ప్రజాపాలన అందించాలి

- ఎమ్మెల్యే మందులసామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు చేరువగా ప్రజాపాలన అందించాలని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,అధికారుల ముందస్తు సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలన్నారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారెంటీలపై దరఖాస్తులను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని నేటి నుంచి జనవరి 6 వరకు పని దినాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామపంచాయతీ మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులో సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల ముందుకు వచ్చిందని చెప్పారు, గత పది సంవత్సరాల నిజాం నిరంకుశ, అరాచక పాలనకు చరమగీతం పాడిన ప్రజలు ప్రజాపాలనకు స్వాగతం పలికారని ఆయన చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులందరూ సన్నద్ధమై రేపటి నుండి జరిగే కార్యక్రమంలో విధిగా పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.తాను తుంగతుర్తి నియోజకవర్గంలో 27 ఏండ్లుగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తనను గుర్తుపట్టని వారెవరు ఉండరని చెప్పారు.నియోజకవర్గంలో తిరిగి తెలంగాణ రాష్ట్ర స్వాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేశానని చెప్పారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో మండలాల్లో ప్రజలకు కావాల్సిన కనీససౌకర్యాలు తనకు తెలుసని చెప్పారు.నియోజకవర్గ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది అమరులు తమ ప్రాణాన్ని త్యాగం చేయగా తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు.అడిషనల్ కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి,ఇందిరమ్మఇండ్లు, మొదలైన పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక్కరోజు ముందుగానే అప్లికేషన్లు వస్తాయని గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని వాటిని ముందుగానే నింపి గ్రామసభకు వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు.అలాగే నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, తిరుమలగిరి మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్,నాయకులు ఎలిసోజు నరేష్, కందుకూరి లక్ష్మయ్య సుంకరి జనార్దన్, మూల అశోక్‌రెడ్డి, కందుకూరి అంబేద్కర్, పేరాల వీరేష్, భాస్కర్, జిమ్మిలాల్, రఘునందన్,దాచేపల్లి వెంకన్న, ధరావత్ రామోజీ,ప్రేమ్‌ప్రసాద్ పాల్గొన్నారు.



వంగవీటి మోహన్‌రంగ ఆశయాలను యువత సాధించాలి

నవతెలంగాణ-చింతలపాలెం

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేదల అభ్యున్నతి కోసం కృషిచేసిన వంగవీటి మోహన్‌రంగ ఆశయాలను యువత సాధించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సభ్యులు కాసర్ల ఏడుకొండలు పిలుపునిచ్చారు.మంగళవారం దొండపాడు గ్రామంలో రంగ 35వ వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, కర్షక అణగారిన బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మంచి మనస్సు ఉన్న నేత వంగవీటి రంగ అన్నారు.ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా కాపు జాతి ఐక్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో తోట శేషు, పీఏసీఎస్ చైర్మెన్ కలకొట్ల కోటిరెడ్డి, అన్నెపురెడ్డి సైదిరెడ్డి, వివిధ కులపెద్దలు పాల్గొన్నారు.

అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీలకు నేటి నుండి దరఖాస్తులకు శ్రీకారం చుట్టింది. సోమవారం ప్రజాపాలన దరఖాస్తు ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుండి అన్ని గ్రామాల్లో మున్సిపల్ వార్డుల్లో జనవరి 6 వరకు దరఖాస్తులు కరించనున్నదని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రగతి పదం సకల జనహితం ప్రజా ప్రభుత్వం అనే కాన్సెప్ట్‌తో మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు రంగం సిద్ధమైంది మండలంలోని బోడలుదిన్న, కందులవారిగూడెం, బూర్గులతండా, రోళ్లవారిగూడెం గ్రామాల్లో గురువారం, దిర్శించర్ల, పెంచికల్‌దిన్నె, కల్లూరు, చిల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం, దాచారం, సోమవారం, ముకుందాపురం, ఎల్లారం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మేడారం, వైకుంఠాపురం, బక్కయ్యగూడెం,ఫత్తేపురం గ్రామాల్లో నూతన సంవత్సరం రెండో తారీఖున పులగం మండలతండాలో,బుధవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కార్యాలయం పేర్కొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చుటకై ప్రతి గ్రామంలోనూ మున్సిపల్ వార్డుల్లోనూ జరుగు గ్రామసభల్లో ప్రజలంతా తమ దరఖాస్తులు అందజేసి ప్రభుత్వం అందజేసే పథకాల లబ్ది పొందాలని కోరారు.

100 యూనిట్ల రక్తం సేకరణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని నాగార్జున సిమెంట్ పరిశ్రమలో ఆర్ఆర్ హెల్త్ సెంటర్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు.శిబిరంలో 100 యూనిట్ల రక్తాన్ని కార్మికులు,యువకులు అందించారు.శిబిరాన్ని పరిశ్రమ ప్రెసిడెంట్ ఎస్ చక్రధర్ ప్రారంభించి మాట్లాడుతూ 2008లో ప్రారంభమైన ఈ రక్త సేకరణ నేటికి 1400 యూనిట్లకు పైగా రక్తాన్ని నల్లగొండ,సూర్యాపేట ప్రభుత్వాస్పత్రులకు అందించా మన్నారు.రక్తదాతలు వందలాది మంది ప్రాణాలు కాపాడు తున్నారని, వారందరికీఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరిరావు, బోర్డ్స్ వైస్‌ప్రెసిడెంట్ రఘువర్మ, సీనియర్ డీజీఎం సతీష్‌కుమార్, మేనేజర్ దస్తగిరిరెడ్డి, యూనియన్ నాయకులు శ్రీనివాసచార్యులు, శ్రీనివాసరాజు,సూర్యాపేట ప్రభుత్వ వైద్యాధికారులు నజీర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణకు నాంది పలకాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

వ్యవసాయరంగంలో నూతన ఆవిష్కరణల కోసం విద్యార్థులు నిత్య పరిశోధనలు చేపట్టాలని కేవీకే శాస్త్రవేత్త దొంగరి నరేష్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ సందర్శనలో భాగంగా మాట్లాడారు.విద్యార్థులు చదువులో భాగంగా నూతన ఆవిష్కరణలను కనిపెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కృషి విజ్ఞానకేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారీవిధానం, మొక్కల పెంపకం, ఇరిగేషన్ పద్ధతులు , డ్రిప్ సిస్టం, వరి సాగులో చీడపీడలతో సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి దీపపుకాంతుల విధానం వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నాగప్రసాద్, యాకూబ్, నాగరాజు, ఆదినారాయణ, రవీందర్‌రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నేడు తెలంగాణ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతున్నందున తుంగతుర్తి నియోజకవర్గం లో ఉన్న ప్రజలందరూ వారి వారి గ్రామ పంచాయతీల దగ్గర ప్రభుత్వం అమలుచేయబోయే ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు అన్నారు. బుధవారం తుంగతుర్తిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, దళారీ వ్యవస్థ లేకుండా కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ మహాలక్ష్మి, గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అమలు అందజేయాలనేదే మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రామడుగు నవీన్‌చారి,కాంగ్రెస్ నాయకులు మాచర్ల అనిల్, అక్కినేపల్లి నరేష్, ముస్లిం మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, కొండా వెంకన్న, ఎస్కే హసేన్, నలబాల సంతోష్, టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి సిద్ధిక్, ఎస్కె. ఉమీర్ తదితరులు పాల్గొన్నారు.





'యువత మంచిమార్గంలో నడవాలి'

నవతెలంగాణ-చివ్వెంల

ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, సూర్యాపేట డీఎస్పీ పరికె నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం చివ్వెంల ఎస్సై మధు, దురాజ్‌పల్లి శివారులోని ప్రతిష్ట కాలేజ్ లో సైబర్ నేరాలు, డ్రగ్స్ మత్తు మందులు, గంజాయి నిషేధం,మహిళలు, పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహనా సదస్సు నిర్వహించారు..పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్‌ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటాపాటల ద్వారా కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,సాయిశంకర్, వెంకట్‌రెడ్డి, ప్రతిష్ట కాలేజీ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో వీధిలో కూర్చోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన 40 బెంచీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. సమాజ సేవకై వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,ముత్తవరపు పాండురంగారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, పందిరి నాగిరెడ్డి, ఎస్ఎస్.రావు, రాయపూడి వెంకటనారాయణ,మీలా సత్యనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, పైడిమర్రిసత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షీకి శుభాకాంక్షలు తెలిపిన అనురాధ

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నూతనంగా ఎంపికైన దీపాదాస్ మున్షీని బుధవారం కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు.ఈనెల 28 నుండి జనవరి 6 వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గడపగడపకు ప్రజాపాలనపై,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఎన్ని ఇబ్బందులు వచ్చినాఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరుస్తామని తెలిపారు.



ఎస్సారెస్పీ కాలువల ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలి

నాగారం :ప్రభుత్వం ఎస్సారెస్పీ కాలువల ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డిమాండ్ చేశారు.బుధవారం నాగారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులు కాలువల మీద ఆధారపడి వ్యవసాయభూములను సాగు చేసుకుని నాట్లు వేశారని, వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కడియంకుమార్,కేవీపీఎస్ జిల్లా సహాయ కమిటీ దేవరకొండ యాదగిరి, గుడిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ 2వ వార్డుకు చెందిన సాయిగూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు ఆలేటి ఉపేందర్ మంగళవారం మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి బుధవారం సాయి గూడెం లోని ఆయన నివాసం వద్ద పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గ్యాదపాక నాగరాజు, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ యాదవ్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపంత్, దాసి సంతోష్, భరత్ తదితరులు ఉన్నారు.

ఇంటి నిర్మాణానికి సహకరిస్తా



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని వాల్లపల్లి గ్రామానికి చెందినఅడపు శంకరయ్య లక్ష్మమ్మ దంపతుల తాటాకుల గుడిసె విద్యుత్ ప్రమాదం వల్ల ఖాళీపోయింది. దీని స్థానంలో రేకులతో నూతన ఇంటి నిర్మాణం చేయిస్తానని రాచకొండ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ హామీ ఇచ్చారు. బుధవారం కాలిపోయిన గుడిసెను వారు పరిశీలించారు. వృద్ధ దంపతులను ఓదార్చారు. రేకులతో నూతన ఇంటి నిర్మాణం చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు,దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కర్తి పాపయ్య, ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ దోటి జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి జినుకల యాదయ్య, బిఆర్ఎస్ తంగేళ్ల సత్తయ్య, రాజు రాజశేఖర్, స్వామి పాల్గొన్నారు.

నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వ అభయ హస్తం

- ఆరు గ్యారెంటీల పథకాల దరఖాస్తుల స్వీకరణ
- ప్రతి మండలానికి మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లు

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు గురువారం నుండి ప్రారంభం కానున్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలో అందుకోసం పకడ్బందీగా ఎలాంటి రద్దీ లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ఈనెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు(డిసెంబర్ 31 జనవరి 1 వరకు సెలవు దినాల మినహాయింపు) ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 6గ్యారంటీ పథకాలకోసం దరఖాస్తు స్వీకరించనున్నారు. వందమంది కుటుంబాలకు ఒక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారూ. ప్రజా పాలనలో దరఖాస్తులు ఇవ్వలేని వారు నేరుగా ఆయా గ్రామపంచాయతీలో మున్సిపాలిటీలలో జనవరి 6 లోపల దరఖాస్తు ఇవ్వాలని కోరడం జరిగింది. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు స్వీకరించాలని దరఖాస్తులో ఉన్న ఐదు పథకాలపై ఒకే దరఖాస్తు స్వీకరించాలని నిబంధన పెట్టారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా స్థాయిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ ఆయా శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేకమైన సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులను వివిధ మండలాలకు మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. అందులో భాగంగా ఆయా గ్రామాలకు వెంటనే వెళ్ళవలసిందిగా బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అధికారులుగా నియమించిన వారు ఆయా ప్రాంతాలకు వెళ్లి సమావేశాలు ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించి సూచనలు చేశారు.

కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరంలేదు?

దరఖాస్తులో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం లేదని ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు పాసుబుక్కులు, రైతు బంధు కోసం రైతు పాస్ పుస్తకాలు ఉంటే సరిపోతుందని తెలుపుతున్నారు. అధికారులు పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడంతో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం పెద్ద ఎత్తున ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు.

ప్రజా పాలనపై అధికారులకు అవగాహన

నవతెలంగాణ-గుండాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6గ్యారంటీ పథకాల ప్రజాపాలన



గుండాల...

కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఆలేరు ఏడీఏ వెంకటేశ్వర్లు అధికారులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామాలలో ముందురోజే గ్రామసభలు ఏర్పాటు, దరఖాస్తు ఫారాలు అందజేయాలని అన్నారు. అధికారులు వాటర్, టెంట్‌తో పాటు తగిన ఏర్పాట్లు, సమయపాలన పాటించాలని, సమన్వయంతో ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. ఏ గ్రామానికి కేటాయించిన తేదీలో దరఖాస్తుదారులు హాజరు కాకపోతే జనవరి 6 తారీకు వరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డు లేకపోతే ఆధార్ నెంబర్‌తో అప్లికేషన్లు తీసుకోవచ్చని తెలిపారు.ఆరు గ్యారెంటీ పథకాలపై వచ్చే దరఖాస్తులే కాకుండా జనరల్ కౌంటర్ ద్వారా తెల్ల పేపర్‌పై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన అధికారులు తీసుకోవాలన్నారు. అనంతరం నేడు జరిగే గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు ఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి శ్రీనివాసులు, తహశీల్దార్ జల కుమారి, ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని లావణ్య,ఏఈలు దామోదర్, పరమేశ్వర్, అనూష పంచాయితీ కార్యదర్శులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : నేటి నుండి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమం పై

బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో పలు శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమా, నియోజకవర్గం స్పెషల్ ఆఫసర్ మాన్య నాయక్, మండల ప్రత్యేక అధికారి జయపాల్ రెడ్డి, ఎంపీడీఓ రాములు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్‌లు, విబికేలు, పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : ప్రజా పరిపాలనపై భువనగిరి మున్సిపాలిటీ



భువనగిరిరూరల్...

కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6గ్యారంటీల పథకాలు అర్హులైన పేదప్రజలకు అందించే విధంగా గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గ్రామసభలకు సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులను ముందుగానే ఆహ్వానించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : నేటి నుండి జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ దేవి సింధు ప్రజలు కోరారు బుధవారంపోచంపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఏర్పాటుచేసినప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ, అవగాహన సమావేశంలో పాల్గొని సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సదినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని 13 వార్డ్ లలో డిసెంబర్ 28 నుండి జనవరి 06 వరకు వార్డు సభలు నిర్వహించి నిర్దేశించిన దరకాస్తు ఫారం లను లబ్దిదారులకు ఇవ్వడం, వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి , కౌన్సిల్ సభ్యులు కర్నాటి రవీంధర్ దేవరాయ కుమర్ , కో-అప్షన్ సభ్యులు నుస్రథ్ సుల్తానా ప్రజా పాలన టీం లీడర్ల, మునిసిపల్ AE , వార్డు అధికారులు, ఆర్..పి లు, అంగన్ వాడి సిబ్బంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం) : సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఈనెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాలపై వివిధ శాఖలఅధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ 28న మోదుగుకుంట, మొరిపిరాల, మొదుబావిగూడెం, సారగండ్లగూడెం 29న పల్లెర్ల, పల్లెపాహడు 30న లింగరాజుపల్లి, తిమ్మాపురం, పోలిరెడ్డిపల్లి, ఉప్పలపాడు జనవరి 2న ఆత్మకూర్ 3న కూరెళ్ళ, రహింఖాన్ పేట, ఆత్మకూర్ 4న కొరటికల్, పారుపల్లి, ఆత్మకూర్ 5నటీరేపాక, సింగారం, రాయిపల్లి, సర్వపల్లి 6నఖ్రాయపల్లి, రాఘవపరం, పుల్లాయిగూడెం, తుక్కపురం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంపై గ్రామసభలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



ఆత్మకూర్(ఎం)...

ఎండి నిరంజన్ వలి డిప్యూటీ తహశీల్దార్ పజిల్లుద్దీన్ ఎంపీ ఓ పద్మావతి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : ప్రజా పాలన అవగాహన కార్యక్రమం అమలుకై బుధవారం రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ నెల28 నుండి వచ్చే నెల 6 వరకు గ్రామ సభలు నిర్వహించడానికి అందరూ ప్రజా ప్రతి నిధులతో అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గోపగాని బాలమని, మండల ప్రత్యేక అధికారి పద్మావతి, తహశీల్దార్ దామోదర్, ఎం. పి. ఓ దినకర్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, పంచాయతి కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వీఏఓ లు, కారోబార్లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలయ్యే విధంగా చూడాలని బొమ్మలరామారం మండల ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఓం శివ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన 6 గ్యారంటీల పథకం పై మండల ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 తేదీ నుండి వచ్చేనెల ఆరో తేదీ వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను గ్రామసభల ద్వారా తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనవసరమైన జిరాక్సులు జమ చేయకుండా దరఖాస్తు పత్రంతో ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ రెండు మాత్రమే జతపరచాలని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.ఈ పథకం సమర్ధవంతంగా విజయవంతం అయ్యే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో సరిత, ఎంఏఓ పద్మ, ఎంపీఓ శ్రీ మాలిని, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రం లోని ఎంపీడిఓ కార్యాలయం లో వప్రజాపాలన సభల నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ మాట్లాడుతూ ఈనెల 28 తేదీ నుండి వచ్చేనెల 6వతేదీ వరకు అన్ని గ్రామాల్లో గ్రామ సభను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు పత్రాలను గ్రామసభల ద్వారా తీసుకోవాలని సూచించారు.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనవసరమైన జిరాక్సులు జమ చేయకుండా దరఖాస్తు పత్రంతో ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ రెండు మాత్రమే జతపరచాలని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మానే ఉమాదేవి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,గిద్దె కరుణాకర్, మోహన్ బాబు నాయక్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్ రెడ్డి ,వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, ఇమ్మడి మల్లప్ప ,సురేష్, శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాటమే అమరులకు ఘన నివాళి

నవతెలంగాణ-రామన్నపేట



ప్రజల పక్షాన పోరాడి అశువులు బాసిన అమరవీరులకు ప్రజల పక్షాన పోరాటం చేయడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. పార్టీ నాయ కులు పొట్లచెర్వు రాములు మూడవ వర్ధంతిని మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్మారకస్థూపానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు ప్రజాసమస్యలపై అనేక పోరాటాల్లో పాల్గొని ప్రజల గొంతుకై నిలిచారన్నారు. కళాకారుడిగా ప్రజల సమస్యలపై గొంతువిప్పి పాడి పాడారన్నారు. రజక వృత్తిదారుల సమస్యలపై పోరాటం నిర్వహించి, చిన్న తనం నుండి నిబద్ధత, సీపీఐ(ఎం) కార్యకర్తగా ఎదిగిన రాములు లేనిలోటు పార్టీ ఉద్యమానికి తీరని లోటన్నారు.ప్రజా సమస్యలపై పోరాడటమే రాములుకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు అంతటి సత్తయ్య, కల్లూరి జంగయ్య, సాగర్ల శేఖర్, పొట్లచెర్వు రాధ, తండ సోమేష్, పొట్లచెర్వు శంకరయ్య, పొట్లచెర్వు శ్రీహరి, గాయత్రి లు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ పనులను బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. 90రోజుల్లో పనులు పూర్తిఅవు తాయని, ఆలేరు రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ అభివృద్ధి పై మంత్రు లతో చర్చించి మని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఎంపీపీ గంధమల అశోక్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, శరాజుపేట, తూర్పు గూడెం సర్పంచులు బండ పద్మా పర్వతాలు, వంగాల శ్రీశైలం, షారాజీపేట, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఎం ఏజాజు , కే సాగర్ రెడ్డి, బీజానా భాస్కర్, ఎగిడి యాదగిరి, ఎగిరి మల్లయ్య, ఎగిడి శ్రీశైలం, పోరాలా సతీష్ , ఆరె ప్రశాంత్, తుంగ కుమార్, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, తూర్పాటి అబ్బులు , కర్రె అజయ్ ,పర్రె రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకమును సద్వినియోగం

నవతెలంగాణ-బొమ్మలరామారం



విశ్వకర్మ యోజన స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు ముత్యాల హనుమంత్ రెడ్డి అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ. చేతి వృత్తిలో వారి కోసం ప్రధాన మోడీ 15 వేల కోట్లతో ఈ స్కీమ్ ప్రకటిం చారని, 18 రకాల చేతివృత్తుల వారు అర్హులైన చెప్పారు. ఆయా చేతివృత్తులు కొనసాగుతున్న వారు తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చీర గణేష్, బూత అధ్యక్షులు ముత్యాల సురేందర్‌రెడ్డి, బీజేపీ ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్‌చారి, సుభాష్‌రెడ్డి, తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం స్వయం ఉపాధికి పెద్ద భరోసా అని, సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని విలేకర్లతో మాట్లాడుతూ 18 రకాల కులవృత్తులు, చేతివృత్తులు విశ్వకర్మ యోజన పథకమునకు అర్హులన్నారు. దరఖాస్తుతో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఫ్యామిలీ ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్ తో జత చేసి మీ దగ్గరలోని సీఎస్సీ సెంటర్‌లో ఆన్‌లైన్ చేయించాలన్నారు.శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయలు, శిక్షణ పొందిన వారికి పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ.15 వేలు, కిట్ ఉచితంగా ఇస్తారన్నారు.

మల్లేశం పరామర్శించిన భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మూటకొండూర్ వైస్ ఎం. పి. పి ఇల్లందుల మల్లేష్ గౌడ్ మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగి గాయాలు కాగా, యూత్ నాయకుడు శరత్‌ని, సాయిగూడెంకు చేందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేటి ఉపేందర్ గుండెపోటుతో మరణించగా ఆయా కుటుంబాలని, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పుట్ట మల్లేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షులు బిదాని బాలరాజు, ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, సీనియర్ నాయకులు ఎర్ర దేవధానం, పుట్ట పవన్, 2వార్డు అధ్యక్షులు కే రాంచంద్ర రెడ్డి, అందె భరత్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి సహకారంతో ఆలేరు నియోజకవర్గం లో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో బుధవారం రైల్వే గేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో 186 గ్రామాలు, రెండు మున్సిపాలిటీలు 24 బూతులు, మొత్తం 210 బూతుల గాను ప్రతి బూతు నుండి ప్రజా పాలన ద్వారా గ్రామసభ నిర్వహించాలని,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను ఇంప్రూవ్ ఇంప్రూవ్మెంట్ చేస్తామని చెప్పారు. ప్రజల నుండి నేరుగా గ్రామసభ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇంటికే దరఖాస్తు షా రా లం వస్తాయని మీకు కావాల్సిన రేషన్ కార్డు, గృహలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకం ఏది అవసరమున్న ఫామ్ లో నింపి, అధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు. గ్రామ సభకు కోసం ప్రతి గ్రామంలో దండోరా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీల యాదయ్య ఆకస్మిక మరణం బాధాకరం

నవతెలంగాణ-రామన్నపేట

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నీల యాదయ్య ఆకస్మిక మరణం బాధాకరమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షుడు నీల యాదయ్య ఆకస్మత్తుగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం యాదయ్య స్వగ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యుల ఓదార్చి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, బత్తుల కృష్ణ గౌడ్, ఎంపీటీసీలు మాదూరి జ్యోతి రామచంద్ర రావు, ఎండి రెహన్, గోదాసు పృథ్వీరాజ్, నిదానపల్లి సర్పంచ్ గుత్త నరసింహారెడ్డి, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, రామిణీ రమేష్, ఎండి అక్రమ్, జెల్ల వెంకటేష్, కూనూరు కృష్ణ గౌడ్, సాల్వేరు లింగం, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన పలువురు నాయకులు

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నీల యాదయ్య ఆకస్మికంగా మరణించడంతో ఆయన భౌతికకాయాన్ని తెలంగాణ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నరసింహ, రాష్ట్ర కార్యదర్శి జక్కిలి ఐలయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహా, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ యాతకుల అంజయ్య, రాష్ట్ర తెలుగురైతు నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కార్యదర్శి నక్క రామ్ భనేష్, పార్లమెంట్ కార్యదర్శి లింగాల యాదయ్య, చిట్యాల మండల అధ్యక్షులు కొంపల్లి అశోక్, రైతు నాయకులు పిశాటి మాధవ రెడ్డి, మామిడి పద్మా రెడ్డి, టి.యస్.యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, నాయకులు పోచబోయిన నరసింహా, నార్కెట్ పల్లి మండల అధ్యక్షులు శివరాం ప్రసాద్, నకిరేకల్ మండల అధ్యక్షులు అంతటి రాములు, అ రురి సత్తయ్య, చింత రాజు, లక్ష్మణ్, రాపోలు బలరాములు, ఉప్పల ప్రభాకర్, దిండుగాల రాములు, గోసిక చక్రపాణి, తెలుగుదేశం పార్టీ మండల బి.సి సెల్ అధ్యక్షులు పున్న వెంకటేశం, గంజి వీరయ్య, గాదె జానీ, పోచబోయిన మల్లేశం, మహేందర్, కర్రె మల్లేశం, తడక కోటేశ్వర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకి వినతి పత్రం అందజేశారు. ఆలేరు నియోజకవర్గం స్థాయిలో విశ్రాంతిభవనం ఏర్పాటు చేయాలని, ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు అందేటట్లు కృషి చేయుటకు అసెంబ్లీలో చర్చించాలని కోరారు . అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, రాజయ్య ,జి రామచంద్రయ్య , వి ఆనందం,, ఎండీ అలీముద్దీన్,,డి నరసయ్య ,వి యాదగిరి,, జి లక్ష్మీనారాయణ ,ఎం యాదగిరి , కే సత్తయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతిని స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-గుండాల



విద్యార్థుల ప్రగతిని స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్ అన్నారు. బుధ వారం ఆయన పాచిల్ల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలిమెట్టు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్స్‌ను, ఎఫ్ఎల్ఎన్‌కు సంబంధించిన బేస్‌లైన్ టెస్ట్,మాసవారు పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని యాప్‌లో పొందుపరచాలన్నారు. ఇంకా ఆరు నాన్ నెగోషియల్‌కు అనుగుణంగా పాఠ్యాంశ బోధన చేయాలని, ప్రతినెలా మూడో శనివారం పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించాలన్నారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరేశం, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,సీఆర్పీ దేవనబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పచ్చలకట్ట సోమేశ్వరస్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజుశర్మతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పుట్టపాక భీష్మాశర్మ, కాంగ్రెస్ భువనగిరి పట్టణఅధ్యక్షులు కూర వెంకటేష్, 19వ వార్డు కౌన్సిలర్, వడిచెర్ల లక్ష్మీకృష్ణ యాదవ్, ఆలయ మాజీ చైర్మెన్ దేవరకొండ నర్సింహాచారి, కొల్లూరి రాజు, పిట్టలబాలరాజ్, వినోద్ పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యం పేరెంట్స్ తీవ్రఆగ్రహం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలోని మంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం హెచ్ఎం తీరు రోజురోజుకు మితిమీరుతుండగా ఆగ్రహించిన పేరెంట్స్ బుధవారం తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల పట్ల కక్ష సాధింపు చర్యలు, పాఠశాలను పూర్తిగా వ్యాపార ధోరణి చేస్తూ అటు యాజమాన్యం ఇటు హెచ్.ఎమ్ దిగజారుతూ ప్రవర్తించడం పట్ల పేరెంట్స్ ఆగ్రహానికి లోనయ్యారు. గత 2 సం.లుగా ఫిర్యాదు చేస్తుండగా డీఈవో ఉన్నతాధికారులు స్పందించకపోవడం పట్ల డిఇఓ నిర్లక్ష్యం స్పష్టమైపోయింది. దీంతో ఏకంగా పేరెంట్స్ మాటల యుద్ధానికి దిగుతూ చేతలకు పని చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై డిఈఓ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న చర్యలపై డివో స్పందించాలని లేనిపక్షంలో చర్యలకు డీఈవో బాధ్యులవుతారని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




నవతెలంగాణ-నల్లగొండటౌన్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన పానగల్ కట్టకింద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. టూ టౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామానికి చెందిన కొల్లు దామోదర్ రెడ్డి (48) గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ పట్టణంలోని శివాజీ నగర్ ప్రాంతంలో అద్దెకు ఉంటున్నాడు. రోజువారి మాదిరిగా గ్రామానికి వెళ్లి వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా మంగళవారం రాత్రి పానగల్లు కట్ట కింద అర్బన్ హాస్పిటల్ దగ్గర బైకును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'పేదలకు అన్నదానం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధం'

నవతెలంగాణ-పెద్దవూర



ఆర్థికంగా ఇబ్బందివున్న నిరుపేద కుటుంబాలకి బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధంగా ఉంటుందని బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండలం, మునగపాయిగూడెం గ్రామంలో మేడారం కృష్ణయ్య(75) మృతి చెందారని తెలుసుకుని వారి కుటుంబానికి, మృతుని అంత్యక్రియలకు వచ్చిన బంధువులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా సహాయం కోరేవారు టోల్ ఫ్రీ నెంబర్ 9581742356కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిట్లోకి ప్రజాపాలన

- నేటి నుంచి జనవరి 6వ వరకు సమావేశాలు
- 5 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ
- పక్కదారి పట్టకుండా నిజమైన లబ్దిదారులకే పథకాలు
- ప్రజాపాలన కోసం ప్రత్యేక అధికారుల బృందాలు ఏర్పాటు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 260 టీములు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని ప్రజలకు హామీఇచ్చి నేడు రాష్ట్రంలో అధికారంలోకివచ్చిన విషయం తెలిసిందే. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి అడుగువేస్తూ పల్లెపల్లెనా రాష్ట్రమంతటా ప్రజల ముంగిట్లోకి ప్రజాపాలన సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వ లోపాలను సవరించడంతోపాటు ఆరు గ్యారంటీల పథకాలు పక్కదారిపట్టకుండా నిజమైన లబ్దిదారులకు చేరేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పకడ్బందీగా ప్రభుత్వ యంత్రాంగాన్ని గ్రామస్థాయి ప్రజలకు చేరువగా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సచివాలయంలో సమావేశం ఏర్పాటుచేసి దిశానిర్దేశం చేశారు. నిజమైన లబ్దిదారులకు దశలవారీగా నిర్ణీత కాలపరిధిలో తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తనదైన మార్క్ సాగిస్తున్నారని చెప్పవచ్చు. ఈనెల 28 నుంచి జనవరి 6వ వరకు ప్రతి గ్రామంలో, పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించనుంది. ప్రజాపాలన కార్యక్రమంలో ఐదు గ్యారంటీలు అయిన మహలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాలకు దరఖాస్తులు గ్రామస్థాయిలో స్వీకరించబడుతుంది. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారులు దరఖాస్తులను వెంటనే పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రూపొందించిన సాఫ్ట్వేర్లో నమోదు చేయబడుతుంది.

నల్లగొండ జిల్లాలో..

ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 151 బృందాల ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 844 గ్రామ పంచాయతీల్లో 112 టీమ్లు, 8 మున్సిపాలిటీల్లో 39తో కలిపి మొత్తం 151 టీమ్లను ఏర్పాటు చేయనున్నారు. మండలస్థాయిలో ఏర్పాటుచేసిన బృందాలు ప్రతి బృందం రోజుకు రెండుగ్రామసభలు నిర్వహించేటట్లు ఏర్పాటు చేయనుంది.

సూర్యాపేట జిల్లాలో..

జిల్లాలో జిల్లా అంతటా 58 టీమ్స్ ఏర్పాటు చేశారు. 475 గ్రామపంచాయతిలలో 46 టీమ్స్, ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులో లలో 12 టీమ్స్ అధికారులు ఏర్పాటు చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో..

జిల్లాలో అధికారులు 51 టీమ్స్ ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీలో 37 టీములు, మున్సిపాలిటీలో 14 టీమ్లను ఏర్పాటు చేశారు. దీనికి 1961కౌంటర్లను ఏర్పాటు చేశారు.

100 కుటుంబాలకు ఒక కౌంటర్..

గ్రామపంచాయితీ పరిధిలో గ్రామ కార్యదర్శి, సర్పంచ్, వార్డుసభ్యుల మధ్య 100 కుటుంబాలకు ఒక కౌంటరు ఏర్పాటు చేయనుంది. దరఖాస్తుల స్వీకరణ గందరగోళం జరగకుండా మహిళ, పురుషుల కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఐదు గ్యారంటీలకు నిజమైన లబ్దిదా రులను గ్రామసభల ద్వారా ఎంపికచేసే విధంగా ప్రత్యేక బృందాలు చొరవచూపుతున్నాయి. దరఖాస్తుల సీ ్వకరణకు ముందు అవసరమైన వివరాలతోపాటు ఆదార్కార్డ్. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా సమర్పించేలా అధికారులు చూడాలి. దరఖాస్తుదారులు అధికారుల నుండి తప్పనిసరిగా రశీదు పొందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.

నేటి నుంచి ప్రజా పాలన

నవతెలంగాణ-కట్టంగూర్

నేటి నుండి మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎంపీడీవో పోరెల్ల సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న నల్లగుంటపోలు, భాస్కర్లబావి, మల్లారం గ్రామాలలో 29న రామచంద్రపురం, పందెనపల్లి, పిట్టంపల్లి గ్రామాలలో 30న ఈదులూరు, ఐటిపాముల, కట్టంగూర్‌లలో జనవరి 2వ తేదీన మునుకుంట్ల, పరడ, బోల్లెపల్లి గ్రామాలలో 3వ తేదీన దుగినెల్లి, ముత్యాలమ్మగూడెం, చెరువు అన్నారం, 4వ తేదీన నారగూడెం, కలిమెర, కురుమర్తి, 5న పామనగుండ్ల, ఎరసానిగూడెం, గార్లబాయిగూడెం, 6న ఇస్మానిపల్లి గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం..

ఈనెల 29న మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పోరెల్ల సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక హాజరు కావాలని ఈ సందర్భంగా కోరారు.

సంతాపం తెలియజేసిన జిట్ట నగేష్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సీపీఐ(ఎం) సానుభూతిపరుడు అమరవాది రాజయ్య(72) అకాల మరణం పట్ల సంతాపం తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బుధవారం అమరవాది రాజయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాజయ్య మరణం బాధాకరమన్నారు. రాజయ్యకు ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు కలరు. అనంతరం రాజయ్య అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ నాయకులు బూరుగు విజయకుమార్, గ్రామ శాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, కొంపెల్లి రమేష్ , గుత్తా లక్ష్మీనరసింహారెడ్డి, సిరిపంగియాదయ్య, అమరవాది నరసింహ, అలివేలు, ఊశమ్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రైతువేదికలో ప్రజాపాలన కార్యక్రమంపై నియోజకవర్గ పరిధిలోని అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి వచ్చే నెల వరకు ఆయా మండలాల్లోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నిజమైన లబ్దిదారులను గుర్తించి అధికారులు ప్రభుత్వ పథకాలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, ఎంపీడీవో జ్యోతిలక్ష్మీ, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి'

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాలలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులంతా పార్టీ జెండాను ఎగురవేయాలని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చింది, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎంతోమంది మహానుభావులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యంగా ఉంచిందని, నిరంతరం పేదలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 28న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పార్టీశ్రేణులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ వైస్ చైర్మెన్ మృతి

- గుండెపోటుతో అకాల మరణం
- నివాళులు అర్పించిన గుత్తా సుఖేందర్రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాస్కర్ రావు
- నేడు మిర్యాలగూడలో అంత్యక్రియలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వరరావు (విష్ణు) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. గుండె నొప్పితో బాధపడుతున్న అతనిని మంగళవారం రాత్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కురవిష్ణు పట్టణంలోని 21 వ వార్డు కౌన్సిలర్ గా మున్సిపల్ వైస్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. అతని రెండో భార్య చైతన్య బంగారుగడ్డలోని కౌన్సిలర్ గా ఉన్నారు. కుర్ర విష్ణుకు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. అమెరికాలో ఉంటున్న కుమార్తె బుధవారం రాత్రి మిర్యాలగూడ కు చేరుకోనుంది. పార్థివ దేహాన్ని బంగారుగడ్డలోని అయన స్వగృహంలో ఉంచారు. కుర్ర విష్ణు ఎన్ఎస్యూఐ, కాంగ్రెస్ పట్టణ నాయకులుగా ప్రస్తుతం టిఆర్ఎస్ పట్టణ నాయకులు పనిచేస్తున్నారు. పార్థిక దేహాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, అగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ జడ్పిటిసిలు ఎంపీపీలు వార్డు కౌన్సిలర్లు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కురవిష్ణు పట్టణంలో అందరికీ సుపరిచితుడు కావడం అందరి మన్ననల పొందడంతో పట్టణంలోని అన్ని వార్డు నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. కుర్ర విష్ణు మరణాన్ని జీనించుకోలేక హార్థిక దేహం పై పడి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు రోదించిన తీరు పలువూరిని కలిచి వేసింది. నేడు గురువారం మిర్యాలగూడ పట్టణంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

- హాజరుకానున్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ఎం ఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి మొట్ట మొదటి సారిగా నేడు జరుగనున్న మండల సర్వసభ్య సమావేశా నికి హాజరవు తున్నట్లు మండలం ఎంపీడి కూస్ రెడ్డి విజయకుమారి తెలిపారు. బుధవారం ఎంపీడిఓ కార్యాలయం లో ప్రజాసభల నిర్వహణపై అంగన్వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు నిర్వహించిన సమావేశం లో తెలిపారు.ఎంపిపి అనురాధ సుందర్ రెడ్డి అధ్యక్షతన జరుగ నున్న ఈసమావేశానికీ మండల స్తాయి అధికారులు అందరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన సభల నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించనున్నామని అందులో భాగంగా మహాలక్ష్మీ రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్ ఇళ్లు మొదలైన పథకాలకు సంబంధించిన పథకాల పై వచ్చే దరఖాస్తులు చర్చ సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. సర్పంచులు, ఎంపీటిసిలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తెలిపారు.

రమావత్ దేవోజి మృతి బాధాకరం



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలం దేన్యతండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమావత్ మాంత్య నాయక్ తండ్రి రమావత్ దేవోజి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవోజి మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,తీదేడు గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి,సోసైటి డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి,మద్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య,దాసరి ముత్తయ్య,రాశిక పాండయ్య,రమావత్ శ్రీను,ఆంగోతు రవి,వద్య బాషా నాయక్,నర్సింహ్మ,తదితరులు ఉన్నారు.

నేటి నుండి ప్రజా పాలన గ్రామసభలు

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలు నేటినుండి చండూరు మండలంలో నిర్వహించినట్లు తాసిల్దార్ రవీందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న పడమటి తాళ్ల,జోగిగూడెం, తాస్కనిగూడెం, చొప్పరివారి గూడెం నెల 29న చొప్పరి వారి గూడెం, గొల్లగూడెం, తిమ్మారెడ్డి గూడెం, 30న ఉడతలపల్లి, బోడంగిపర్తి, నేర్మట 2న కస్తాల, దోనిపాముల, ఇడి కూడా 3న చామలపల్లి, పుల్లెంల, కొండాపురం 4న బంగారిగడ్డ, శిర్దేపల్లి, తుమలపల్లి, 5న గుండ్రేపల్లి గ్రామాలలో 5 గ్యారంటీల ధరఖాస్తులు స్వీకరించనున్నారు.

చండూర్ మున్సిపల్ కేంద్రంలోనూ...

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశ పెట్టిన "ప్రజా పాలన"కార్యక్రమము ప్రతి వార్డులో ఈనెల 28 నుండి 6 వరకు (ప్రభుత్వ సెలవులు మినహాయించి) 8 రోజుల పాటు ఉదయం 08.00 గంటల నుండి మద్యాహ్నం 12.00 గంటల వరకు, మద్యాహ్నం 02.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వము యొక్క 5 గ్యారంటీలు ధరఖాస్తు ఫారములు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ మణికరన్ తెలిపారు.



బెల్టుషాప్‌ల నిర్మూలన కోసం అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-చండూరు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాప్ ల నిర్మూలన నిర్ణయాన్ని స్వాగతిస్తు, బెల్ట్ షాప్ ల నిర్మూలన నిర్ణయాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్ళడానికి గాను గ్రామ సర్పంచ్ కుమారి ఇడం రోజా ఆధ్వర్యంలో మహిళలతో కలిసి బుధవారం ర్యాలి చేసారు. ఈ సంధర్భముగా సర్పంచ్ కుమారి ఇడం రోజా మాట్లాడుతు బెల్ట్ షాప్‌ల వల్ల అన్ని సమయాలలో మద్యం అందుబాటులో ఉండటంలో మద్యపాన ప్రియులు మధ్యానికి బానిసలుగా మారి కుటుంబాలు ఆగమ్ అయి పోతున్న సంధర్భంలో, గ్రామంలో బెల్ట్ షాప్ లు లేకుండా చేయుటకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటి నిర్ణయం తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. బెల్ట్ షాప్‌ల యజమానులకు నోటీసులు అందజేశామని తెలిపారు.ఎవరైన షాప్ నడుపుతున్నారని తెలిసినచో సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బీమగాని మల్లేషమ్,పగిళ్ళ ఆది మహేష్, మాజి సర్పంచ్ పోరెడ్డి ముత్తిరెడ్డి, అందె రాము అత్తయ్య శ్రీను, బాలయ్య, మహిళలు కారింగు వెంకటమ్మ, చరిపల్లి విజయలక్ష్మీ, అంజమ్మ, భారతమ్మ మహిళలు పాల్గొన్నారు.

ప్రజాపాలన సభలు పగడ్బందీగా నిర్వహించాలి

- దరఖాస్తులను పారదర్శకంగా చేపట్టాలి: మండల ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన సభలను పకడ్బందీగా నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని మండల ప్రత్యేకఅధికారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడిఓ కార్యాలయంలో మండలస్థాయి అధిరులతో ప్రజాపాలన సభల నిర్వహణ, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని, నేటినుంచి జనవరి6 వరకు పనిదినాల్లో మండలంలోని గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతివార్డుల్లో సభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభ నిర్వహణ సమయంలో ప్రతిదరఖాస్తుదారుడికి 4 నుంచి 5నిమిషాలు కేటాయించాలన్నారు. ప్రతి గ్రామానికి ఒకరోజు ముందుగానే అప్లికేషన్లు వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, వాటిని ముందుగానే నింపి గ్రామసభకు వచ్చేలా చూడాలని సూచించారు. అలాగే నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలన్నారు. ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన విజయవంతంగా అమలు చేసందుకు ప్రభుత్వానికి ప్రజలక ఉద్యోగులు వారధులుగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎంపీడిఓ విజయకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమమావేశం లో అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పెంపునకు అసెంబ్లీలో గళం విప్పాలి

- పట్టణంలో బీసీ సంక్షేమ భవన్‌కు స్థలం కేటాయించాలి
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో వివిధ బీసీ కుల సంఘాల నాయకులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని ఆయన నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ భవన్ కోసం పట్టణంలో స్థలం కేటాయించాలని, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమగ్ర కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీ రిజర్వేషన్లను 42శాతం పెంచాలని కోరారు. అలాగే బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల మున్సిపల్, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో అంకతి సత్యమయ్య, బంటు వెంకటేశ్వర్లు, సందనబోయిన జయమ్మ, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరి బండి శ్రీనివాస్ యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, తుకారం, మండలి సావిత్రి, అంతటి రాములు గౌడ్ దోనెటి అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను గుర్తించి దళితులకు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని 18 రెవెన్యూ గ్రామాలలో ఉన్న బంజారాయి, పోరంబోకు భూములను గుర్తించి భూమిలేని దళిత నిరుపేదలకు ఇవ్వాలని సిపిఐఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం ఆర్ఐ పాండురంగారెడ్డికి ఈ విషయంపై వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయిన నిరుపేద దళితులను గుర్తించి మండలంలోని వివిధ రెవెన్యూ గ్రామాలలో ఉన్న బంజారాయి,పోరంబోకు భూములను దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు,చెల్లం ముత్యాలు లప్పంగి ముసలయ్య, బుల్లి యాదయ్య, పగిళ్ల మల్లయ్య,నా రోజు అంజాచారి,నందిపాటి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

'గ్రూప్స్' గందరగోళంపై ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రూప్స్ పరీక్షల నిర్వహణ పరీక్షలు రీ షెడ్యూల్ జాబు క్యాలెండర్ అంశాలపై నిరుద్యోగుల్లో నెలకొని ఉన్న గజిబిజి గందరగోళ పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ప్రకటన చేయాలని భారత ప్రజాతంత్ర విభజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు రవినాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతు గ్రూప్ వన్ పోస్టుల భర్తీ ప్రక్రియ లీకేజీ కారణంగా వాయిదా పడి కోర్టు కేసు పెండింగ్లో ఉందన్నారు. గ్రూప్ వన్ పరీక్షలు విషయమై స్పష్టతనివ్వాలని, అదే మాదిరిగా గ్రూప్ 2 పరీక్షలను కూడా లీకేజీ కారణంగా వాయిదా వేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం. జనవరి 6, 7 తేదీల్లో పరీక్షల నిర్వహణకు గత టీఎస్పీఎస్సీ బోర్డు తేదీలను ఖరారు చేసిందని, టీఎస్పీఎస్సీ చైర్మన్, కొంతమంది సభ్యులు రాజీనామా చేసి ఉన్నందున పరీక్షలు నిర్వహణ సక్రమంగా జరుగుతుందా లేదా ఆందోళనలో నిరుద్యోగ అభ్యర్థులు ఉన్నారన్నారు. పరీక్షల నియామకాలకు సంబంధించి ఇతర ఏ అంశాల విషయంలోనూ టీఎస్పీఎస్సీ కార్యకలాపాలు సక్రమంగా నడవడం లేదన్నారు. అదే మాదిరిగా గతంలో నిర్వహించిన అనేక పరీక్షల ఫలితాలతో పాటు గ్రూప్ 3,గ్రూప్ 4 ఫలితాలు పెండింగ్ లోనే ఉన్నవని, వాటి విషయంలోనూ అభ్యర్థుల్లో ఉన్న అనుమానాలు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. పరీక్షల నిర్వహణ విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన జాబు క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని, టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చర్యలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

నేటి నుండి ప్రజాపాలన కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బక్క శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1. మహాలక్ష్మి 2. రైతు భరోసా 3. గృహ జ్యోతి 4. ఇందిరమ్మ ఇండ్లు 5. చేయూత పథకాలకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామ పచాయతీలలో నిర్దేశించిన తేదీలలో టీం లీడర్ ఆధ్వర్యంలో గ్రామసభల ద్వారా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

ఎమ్మెల్యే కలిసిన కాంగ్రెస్ అక్కంపల్లినాయకులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలపరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం నవతెలంగాణ వలిగొండ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేశిరెడ్డి వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు బుంగమట్ల మచ్చ గిరి, యూత్ అధ్యక్షులు నిమ్మల కృష్ణ, దేశిరెడ్డి కమలాకర్‌రెడ్డి, కేశబోయిన శంకరయ్య, కేశ బోయిన నర్సింహ, దేశిరెడ్డి వెంకట్ రెడ్డి, కందుల బాలేశ్వర్, బుంగపట్ల రాము, కేశబోయిన వెంకటయ్య, బుంగమట్ల సురేష్, నిమ్మల వెంకటయ్య, శ్యామలసారయ్య, నారి శ్రీనివాస్, నిమ్మల ఆంజనేయులు,కనకబోయినదర్శన్, గోపి నాయక్ పాల్గొన్నారు.



గోవులు పంపిణీ

నవతెలంగాణ- తిరుమలగిరి





తిరుమలగిరి మండలంలోని వెలిశాల ,మొండిచింత తండ గ్రామాల్లో శ్రీరామ గోశాల జై బంజారా గోశాల ఆధ్వర్యంలో 20 మంది రైతులకు గోవులను ఉచితంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ పేద రైతులైన వారికి వ్యవసాయానికి ఉపయోగపడుతుందని ఈ కార్యచరణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడి పెళ్లి రాజేశ్వరరావు, గజ్జల రాధాకృష్ణ, వెలిశాల గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, మొండి చింత తండ గ్రామ ఉపసర్పంచ్ వెం1కన్న, గోశాల నిర్వాహకులు, నవీన్, లావుడ్యా దేవేందర్, సోములు పాల్గొన్నారు.

ప్రజాపాలన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతు కె జండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలని, ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో రేపు 28 వ తేదీ నుండి జనవరి 6 వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవులు డిసెంబర్ 31, జనవరి 1 వ తేదీ మినహా) ప్రజాపాలన కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుతూ మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశంలో మంత్రివర్యులు ప్రజాపాలన కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి రద్దీ, హడావుడి లేకుండా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.అందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, రోజుకు రెండు గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభల ఏర్పాటుతో తగిన కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు స్వీకరించాలని, దరఖాస్తులో ఉన్న 5 పథకాలపై ఒకే దరఖాస్తు ద్వారా స్వీకరించాలని తెలిపారు. ఐదు గ్యారెంటీ పథకాలపైనే కాకుండా ఇతర అంశాలపై కూడా దరఖాస్తులు ఇస్తే స్వీకరించాలని, తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాయడం రాని వారికి దరఖాస్తులు వాసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, దరఖాస్తులు స్వీకరణలో వృద్ధులకు, దివ్యాంగులకు తగిన ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించిన తదుపరి వెంటనే రశీదు ఇవ్వాలని తెలిపారు. గ్రామ సభకు ఎవరైనా రాలేకపోతే జనవరి 6వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయం, గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తులు స్వీకరిస్తారనే విషయాన్ని ప్రజలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామసభలో తగిన ఏర్పాట్లు చేయాలని, మైక్ ఏర్పాట్లు, టెంట్, కుర్చీలు, టేబుల్స్, క్యూలైన్ బారికేడింగ్స్, దరఖాస్తులు, మంచినీటి సౌకర్యం తదితర వసతులు కల్పించాలని తెలిపారు. జీరాక్సు సెంటర్ల యజమానులు దరఖాస్తుల జీరాక్సు కొరకు ఎక్కువ రుసుము వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏరోజు రిపోర్టు ఆ రోజు సాయంత్రం లోగా నిర్ణీత ప్రొఫార్మాలో నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం తిరిగి నాలుగు నెలలకోసారి నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలను పొందేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.మండల స్పెషల్ ఆఫీసర్లు రేపు జరుగబోయే గ్రామ సభలకు సంబంధించిన ఏర్పాట్లను ముందు రోజే వెళ్లి పరిశీలించుకోవాలని, సాఫీగా దరఖాస్తులు స్వీకరించేలా ఏర్పాట్లను పర్యవేక్షించాలని, టంటం ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలిసేలా కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ పోలీసు కమిషనర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆ మూడు పదవులపై అవిశ్వాసం

- మున్సిపల్ చైర్మెన్, ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మెన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం
- కలెక్టర్‌కు సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆ మూడు పదవులపై కచ్చితంగా అవిశ్వాసం తప్పదని పట్టణ ప్రజల జోరుగా చర్చించు కుంటున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో, నియోజకవర్గం సైతం మున్సిపల్ చైర్మెన్,కోదాడ ఎంపీపీ పీఠం, పీఏసీఎస్‌చైర్మెన్ పదవులను దక్కించుకునేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్‌పర్సన్‌పై, ఎంపీపీపై, పీఏసీఎస్‌చైర్మెన్‌పై అవిశ్వాసం ఏర్పాటు చేయాలని సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని నేడు కలెక్టర్‌కు అందజేస్తామని పలువురు ప్రజాప్రతినిధులు తెలుపు తున్నారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్మెన్‌పై 25 మంది అవిశ్వాసంలో సంతకాలు పెట్టినట్టుగా తెలుస్తుంది. మొత్తం 35 మంది ఉండగా ఒకరు చనిపోవడంతో 34 మంది కౌన్సిలర్లు ఉన్నారు.వీరిలో 25 మంది మున్సిపల్ చైర్మన్ పై తిరుగుబాటు చేయనున్నారని సమాచారం. కోదాడ ఎంపీపీ పై కూడా 8 మంది అవిశ్వాసం పెట్టనున్నారని తెలుస్తుంది.మొత్తం 11 మందిలో ఇద్దరు చనిపోగా 9 మంది మిగిలారని, అందులో 8మంది ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టనున్నారు. వీరు కూడా కలెక్టర్‌కు నేడు వినతిపత్రం ఇవ్వనున్నారు. కోదాడ పీఏసీఎస్‌చైర్మెన్‌పై కాంగ్రెస్ కన్ను వేసింది.పీఏసీఎస్‌చైర్మెన్ పదవిని దక్కించుకునేందుకు 8 మంది సంతకాలతో అవిశ్వాసం పెట్టనున్నారు. మొత్తం 13 మంది ఉండగా అందులో ఐదుగురు బీఆర్ఎస్‌కు చెందిన వారు కాగా మిగిలిన 8మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. ప్రస్తుతం 8 మంది కాంగ్రెస్‌కు చెందిన వారు తిరుగుబాటు చేయనున్నారని సమాచారం.దీంతో ఆ మూడు పదవులపై అవిశ్వాసం తప్పదన్న సంకేతాలు వినిపిస్తున్నాయి.

పేదలకు సేవే లక్ష్యంగా ప్రజాపాలన

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ



పేద ప్రజలకు 6 గ్యారంటీలను అమలు చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం స్థానిక బిఆర్ అంబేద్కర్ భవనంలో నియోజకవర్గ స్థాయి ప్రజా పాలనపై అధికారుల ముందస్తు సన్నాహక సమావేశంలో మాట్లాడారు .ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేసే బాధ్యత అధికారులదేనన్నారు. పేదవారికి ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాపాలన ఉద్దేశమన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ,పేదవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం గ్యారెంటీలను అమలు చేశామన్నారు. అర్హత ఉన్న పేదవారందరికీ ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తులు అందలేదని ఎవరిని వెనక్కి పంపవద్దన్నారు. కింది స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారుల వరకు అందరూ పేదవారికి సేవ చేయాలన్నారు. ప్రజాపాలనపై స్థానిక ప్రజా ప్రతినిధులు రాజకీయం చేయవద్దన్నారు. నియోజకవర్గం ఆయా గ్రామాలలో గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. అధికారులు చేసే తప్పులకు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తదన్నారు. ప్రజలతో అధికారులు సహకరించి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి గిరిబాబు, దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఆర్డీవో కార్యాలయ డి ఏ ఓ సంఘమిత్ర, నియోజకవర్గ ప్రజా పాలన ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింహ

నవతెలంగాణ-నాంపల్లి

రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాంపల్లి మండల మహాసభ బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మండల మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, కే కృష్ణారెడ్డి, కే యాదగిరి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి హాజరై మాట్లాడారు. విధంగా సి.పి.ఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్) రద్దు చేసి, ఓ.పి.ఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని, అర్ధాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్లో ఉన్న 3 డీ.ఏ లను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, పదోన్నతుల చేయాలని కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని, పాఠశాలలకు స్కావెంజర్లు స్వీపర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 2022 -23 విద్యా సంవత్సరంనకు గాను నూతన మండల కమిటీని ఎన్నికల అధికారి గేర నర్సింహ సమక్షంలో, ఎన్నికల పరిశీలకులుగా కె. యాదగిరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సిలువేరు నారాయణ ప్రధాన కార్యదర్శిగా, జంపాల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా పున్న కృష్ణయ్య మహిళా ఉపాధ్యక్షులుగా శ్రీమతి కృష్ణవేణి కోశాధికారిగా రవి, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్‌గా భూతం శ్రీనివాస్‌ను మరియు వివిధ కమిటీల కన్వీనర్లను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డికి చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వ్యవసాయ, చేనేత, జౌళికార్మికులకు న్యాయం జరగాలంటే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నేత మోత రాష్ట్ర కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్ నేత కోరారు. బుధవారం కుంభంను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించిమాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇన్‌చార్జిగా మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావుకు ఇవ్వడం వల్ల చేనేత కారులకు న్యాయం జరగదన్నారు.వ్యవసాయ శాఖ చేనేత, జౌళిశాఖ జోడు పదవులు ఉండడమే కాక ఇదే జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా నియ మించడం వల్ల చేనేత కళాకారులకు న్యాయం చేయక పోవచ్చన్నారు. 40 ఏండ్ల చరిత్రను తిరగరాసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపెళ్లి పరమేశ్వర్ ముఖ్యమంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు. జోగు శ్రీనివాస్ నేత, భారత భూషణ్‌నేత, మంత్రి రాములు నేత, వడ్డేపల్లి యాదగిరి, ఉడుత శ్రీరాములు, బిల్లే సత్యనారాయణ నేతలు పాల్గొన్నారు.



వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పట్నంలోని ఆర్డీవో కార్యాలయం ముందు డివిజన్ స్థాయిలో ఉన్న పూర్వ వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు.ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం సాధన సమితి రాష్ట్ర కోకన్వీనర్ లక్ష్మీమల్ల నర్సింహారావు, డివిజన్ అధ్యక్షుడు చింతమల్ల కోటయ్య మాట్లాడుతూ గత జూలై నెలలో వీఆర్ఏలను వివిధ శాఖలోకి ప్రభుత్వం సర్దుబాటు చేసిందన్నారు.అప్పటినుండి ఐడీ కార్డులు ఇవ్వకపోవడం వల్ల వేతనాలు రావడం లేదని వివరించారు.ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో వీఆర్ఏల కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపురించిందన్నారు కొంతమంది ఆత్మహత్యాయత్నం కూడా చేస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏలకు ఐడీకార్డులు ఇచ్చి నెలనెలా వేతనాలు అందిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వార్డు ఆఫీసర్లు,వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావు

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావు తెలిపారు. పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల 113,114 సర్వే నెంబర్లలోగల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతంపై యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవిగౌడ్ ఇటీవల ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ సమక్షంలో 113,114 సర్వేనెంబర్లలో గల ప్రభుత్వ భూమికి సంబంధించి హద్దులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పది రోజుల తర్వాత పూర్తి సర్వే నిర్వహిస్తామని, దానికి సంబంధించిన అట్టి సర్వే నెంబర్‌లో హద్దు ప్రాంతంలో ఉన్నటువంటి భూమి యజమానులకు సర్వేకు సంబంధించి నోటీసులు పంపిస్తామని తెలిపారు.

న్యాయ విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో అభివృద్ధి ముసుగులో నిర్మాణమైన సమీకృత మార్కెట్, పట్టణ , టాంక్ బండ్ సుందరీకరణ, ఐటీ హబ్ పేరుతో జరిగిన అవినీతి,ప్రజాధనం దుర్వినియోగంపై న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,నియోజక వర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేవలం ఎన్నికల్లో ప్రజలను ప్రధానంగా యువతను ఐటీ హబ్ పేరుతో మోసం చేశారని ధర్మార్జున్ విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు కుమ్మక్కై అటు ప్రభుత్వ నిధులు,ఇటు పట్టణ ప్రజల పన్నులను అక్రమంగా దండుకొని ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ట్యాంక్ బండ్ సుందరీకరణ, సద్దలచెరువులో బోటు నిర్వహణకు టెండర్ల కేటాయింపులు, ఏ ఫండ్ నుండి నిధులు కేటాయించారని అడుగుతూ సమాచారహక్కు చట్టం కింద మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేసినా స్పందన లేదని పేర్కొన్నారు. ఈ విషయమై అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు చేస్తానన్నారు.

ప్రజా పాలన విజయవంతం చేయండి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండటౌన్



నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని 48 వార్డులలో ఎనిమిది రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతివార్డుకు ఒక టీం లీడర్, ఆశా వర్కర్, అంగన్వాడి, ఆర్పి ల తోపాటు మున్సిపల్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తు ఫారాలు మున్సిపల్ సిబ్బంది ద్వారా 48 వార్డులలో ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీలలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్ని గ్యారెంటీలకు ఒకటే దరఖాస్తు ఉంటుందని. దరఖాస్తులను నింపేటప్పుడు నీటుగా తప్పులు లేకుండా రాయాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద 25 వందల రూపాయలు, ఐదువందలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పెన్షన్లు, వంటి ఐదు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్‌కార్డులకోసం ప్రత్యేకంగా వైట్‌పేపర్‌పై దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు తమసిబ్బంది సహకరిస్తారని చెప్పారు. వారం రోజులలో దరఖాస్తు చేసుకోనివారి కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

రేపటిలోగా ఖర్చుల వివరాలు వెల్లడించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు డిసెంబర్ 29 వ తేదీ లోగా సమర్పించాలని ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోటీచేసిన అభ్యర్థులు, ఏజెంట్‌లు, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు, అకౌంటింగ్ టీమ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థుల ప్రతి రోజూ నిర్వహించిన అకౌంట్స్ రిజిస్టర్లు, క్యాష్ రిజిస్టర్లు, బ్యాంక్ రిజిస్టర్లు, సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారిగా సమీక్షించి ఎన్నికలలో వ్యయ ఖర్చుల రీ కన్స లేషన్ పై అవగాహన కలిగించారు. ప్రొఫార్మాలలో నింపే విధానాన్ని సహాయ వ్యయ పర్యవేక్షకులు అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో ఎస్కోర్ ద్వారా సంబంధిత డాటాను నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి ఆర్. కిరణ్ కుమార్, సహాయ వ్యయ పర్యవేక్షణ అధికారులు, అకౌంటింగ్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కులనిర్మూలన, శాస్త్రీయవిద్యావిధానం కోసం పోరాడుదాం

నవతెలంగాణ-సూర్యాపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కులనిర్మూలన శాస్త్రీయ విద్య పై పోరాటాలు నిర్వహించాలని రచయిత,కవి కస్తూరి ప్రభాకర్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన సామాజిక విప్లవకారుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తిసభలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ విలువలను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలన్నారు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలన్న ఆర్టికల్ 51 ఏహెచ్‌కు విరుద్ధంగా, డార్విన్ పరిణామ వాదాన్ని పీరియాడిక్ టేబుల్‌ను భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని గుర్చిన పాఠాలను తొలగించడం, భవిష్యత్ తరాలని అంధకారంలోకి ఎత్తివేయడమేననని తెలిపారు.నూతనంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చినటువంటి ప్రభుత్వం కేంద్రం ప్రవేశపెట్టినటువంటి జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర అవసరాలకు తగిన శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించే పాఠ్యాంశాలను పాఠశాల విద్యా వ్యవస్థలో కొనసాగించాలన్నారు.విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తితో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని రాజ్యాంగం సృష్టించిన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, సెక్యులరిజం, స్వామ్య వాద సాధనకు విద్యార్థులు అంబేద్కర్ రచిన పుస్తకాలు చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, రిటైర్డ్ ఎమ్మార్వో లింగంపల్లి భద్రయ్య, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాల లింగయ్య, టీపీటీఎఫ్ జిల్లా కన్వీనర్ కోటయ్య, పిడిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మరికంటి హరీష్, రమేష్,అశోక్, మహేష్, విజయ్, సతీష్ పాల్గొన్నారు.



నియోజకవర్గ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆరోగ్యాన్నింటిల పథకాలు అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రజాపరిపాలన పై భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల కతీతంగా అర్హులైన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గ్రామ సభలకు సంబంధిత గ్రామాల ప్రజాప్రతినిధులను ముందుగానే ఆహ్వానించాలని కోరారు. ఈకార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో అమరేందర్, జిల్లాఅధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు పథకం అమలు చేయడానికి అర్హులైన వారందరికీ అందే విధంగా ప్రజా పాలనలను మార్గదర్శకంగా నిర్వహించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులను కోరినట్లు తెలిపారు బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం రెండు ఉండి ఆరు గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సమీక్ష సమావేశం నిర్వహించిన తర్వాత నియోజకవర్గం ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 100 ఇండ్లకు ఒక కౌంటర్ చొప్పున సమస్యల తలెత్తకుండా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, జీవిత పెన్షన్, గ్యాస్ సిలిండర్, విద్యా వికాసం లాంటి ఆరు పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరికీ అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గత పది ఏళ్ల పాలనలో లలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ గ్రామ సభలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే రోజు వారు లేకుంటే జనవరి 6 లోపల సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచే ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేసేందుకు గ్రామాల్లో నేటి నుంచి 6వ తేదీ వరకు లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు మండల ప్రత్యేక అధికారి వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన గ్రామ సభల సన్నాహక సమావేశాన్ని మండల స్థాయి, గ్రామ స్థాయి ప్రత్యేక అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు ప్రతితో కూడిన దరఖాస్తులను నింపి ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు గానీ ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయడం గానీ లేవని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పద్మ, ఎంపీడీఓ గుండగోని యాదగిరి గౌడ్, ఎంఈఓ కూకుట్ల నర్సింహ్మ, వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, ఎంపీఓ సత్యనారాయణ, పశు వైద్యాధికారి అంగోతు రవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తరుణ్ పాల్గొన్నారు.

ప్రజా పాలన సన్నాహక సమావేశం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ప్రజా పాలన కార్యక్రమం అవగాహన, సన్నాహక సమావేశం బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలు అమలు చేయుటలో భాగంగా ప్రజలకు సులభతరంగా ఉండే విధంగా ప్రజా పాలన దరఖాస్తులను చిట్యాల పురపాలక సంఘం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ప్రతి వార్డువారిగా ఇంటింటికి దరఖాస్తులను కార్యాలయం వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మెప్మా రిసోర్స్‌పర్సన్‌లతో దరఖాస్తులను అందజేసి స్థానిక ప్రజలు సంబంధిత నిబంధనలతో దరఖాస్తులను పూర్తి చేసి వార్డువారిగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు సేకరణ కార్యక్రమంలో స్వీకరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాఘ్య నాయక్, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ పాల్గొన్నారు.

మండలంలో నేటి నుండి ప్రజాపాలన

నవతెలంగాణ-వేములపల్లి

నేటి నుండి మండలంలో ప్రజా పాలన కార్యక్రమం కొనసాగనుంది. 28 నుండి వచ్చేనెల 4 వరకు కార్యక్రమం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈనెల 28న అన్నపురెడ్డిగూడెం, తిమ్మారెడ్డి గూడెం, 29న మంగాపురం, బుగ్గ బావి గూడెం, 30న రావులపెంట, కామేపల్లి జనవరి రెండవ తేదీన ఆమనగల్లు, మొల్కపట్నం మూడవ తేదీ సల్కునూరు, లక్ష్మీదేవి గూడెం, నాలుగో తేదీన వేములపల్లి, శెట్టిపాలెం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామంలో గృహాల సంఖ్యను బట్టి కౌంటర్లు ఏర్పాటు చేసుకుని దరఖాస్తులు స్వీకరిస్తారు. సంబంధిత పథకాలకు జిరాక్స్ కాపీలను జత చేయాలని అధికారులు తెలిపారు.

ఫ్లెక్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని ఫ్లెక్స్‌ప్రింటింగ్ అసోసియేషన్ సమావేశం బుధవారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులుగా నల్లగాసు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మద్దిమడుగు క్రాంతి, ఉపాధ్యక్షులు అమృత్, కోశాధికారి పరమేష్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో సైదులు, అంజి, వెంకీ, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా లక్ష్మణ్

నవతెలంగాణ-నిడమనూరు

టీఎమ్మార్పీఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గన్నేపాక లక్ష్మణ్ నియామకమయ్యారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మెడి పాపయ్య ఆదేశాల మేరకు జిల్లా ఇంఛార్జి రామంజి సైదులు గన్నేపాక లక్ష్మణ్ కి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు ప్రజావాణి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గపరిధిలో గల తుంగతుర్తి, నూతన్కల్, మద్దిరాల మండలాల ఏరియా పరిధిలో గల విద్యుత్ వినియోగదారులకు ఆయా మండల పరిధిలోని 33 / 11 కేవీ సబ్‌స్టేషన్లలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎల్. శ్రీనివాస్‌రావు అన్నారు.విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారం కోసం వినియోగదారులు హాజరై తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీపాల్‌రాజ్,సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ సూర్యాపేట శ్రీనివాసులు డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ సూర్యాపేట పాల్గొంటారని తెలిపారు.

నేటి నుండి ప్రజాపాలన గ్రామసభలు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఆరు గారంటీల అమలులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నేటి నుండి జనవరి 6 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ తెలిపారు. 28వ తేదీన బాపన్‌బాయితండా, సింగారంతండా, కాశీతండా, దేవునిగుట్టతండా, 29న సూర్యతండా, రామన్నగూడెం తండా, రావులపల్లి ఎక్స్‌రోడ్‌తండా, మంచ్య తండా, 30న ఏనేకుంటతండా, కేశవాపురం, మానాపురం, కరివిరాల, జనవరి 2న గొట్టిపర్తి, అన్నారం, సంగెం, రావులపల్లి, 3న వెంపటి,తుంగతుర్తి, తూర్పుగూడెం, బండరామారం,4న వెలుగుపల్లి, గుడితండా, కొత్తగూడెం, గానుగుబండ, గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.టీం లీడర్లుగా తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ వ్యవహరిస్తారన్నారు.

'ప్రజాపాలన'కు సర్వం సిద్ధం

- 6వ తేది వరకు అధికారుల పర్యటన
- మొదటిరోజు 158 జీపీలు, వార్డ్ లలో కార్యక్రమం
- ఇంఛార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లను నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ప్రతి గ్రామం,వార్డ్ లకు నియమించిన టీమ్ లు ఈ నెల 28 నుండి 6 వరకు 8 పనిదినాలలో పర్యటిస్తారని,గ్రామ సభ నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారనీ అన్నారు. దరఖాస్తులు ప్రింట్ చేసి ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని,పూరించిన దరఖాస్తులు ప్రత్యేక టీమ్ లు స్వీకరించి రసీదు అంద చేస్తారని తెలిపారు..రేషన్ కార్డ్ లేని వారు దరఖాస్తు లో సూచించాలని అన్నారు.నియోజక వర్గాల్లో శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధుల ను కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు.మొదటి రోజున జిల్లాలో 158 జీపి.లు,వార్డ్ లలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.ప్రతి రోజూ ఒక టీమ్ రెండు గ్రామాలు పర్యటిస్తానని,పెద్ద జీపి.లు వుంటే రోజు మొత్తం దరఖాస్తులు స్వీకరిస్తానని తెలిపారు. బుధవారం అన్ని నియోజక వర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి అవగాహన కలిగించినట్లు తెలిపారు. దరఖాస్తులు పూరించడంపై అధికారులకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించి నట్లు తెలిపారు.

గ్రామాలు, పట్టణంలో దరఖాస్తు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆడవారికి, మగవారికి వేరువేరుగా క్యూలైన్లను సిద్ధం చేశామని, దరఖాస్తులు అందజేయడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. గ్రామాలు, పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంపై ప్రజలకు విస్తృత ప్రచారం కలిగించేందుకు సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసిని, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు, వారికి కేటాయించిన నియోజకవర్గ పరిధిలోని సిబ్బందికి శిక్షణ నిర్వహించడం జరిగిందన్నారు.దరఖాస్తు లను సేకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డాటా ప్రాసెస్ చేయడం జరుగుతుందని అన్నారు.

దరఖాస్తు పూరించడం పై ఓరియెంటేషన్ కార్యక్రమం..

ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని,ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ లో నిర్లక్ష్యం వహించ రాదనిఅదనపు కలెక్టర్ రెవెన్యూ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.బుధవారం వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి నియోజక వర్గ, మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిఒ లు,గ్రామ స్థాయి అధికారులకు ప్రజా పాలన కార్యక్రమం లో దరఖాస్తు పూరించడం పై ఓరియెం టేషన్ నిర్వహించి అవగాహన కలిగించారు. ప్రజా పాలన కార్యక్రమం లో గ్రామ సభ లలో ఈ నెల 28 వరకు జనవరి 6 వరకు అన్ని శాఖల గ్రామ సిబ్బంది పాల్గొనాలని తెలిపారు.జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారులు,సిబ్బంది కార్యక్రమం సజావుగా,ఆరోగ్య కర వాతావరణంలో నిర్వహించాలని అన్నారు.

దరఖాస్తులో పేర్కొన్న కాలంలు ఏవిధంగా పూరించాలి అన్న అంశంపై అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జడ్పీ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డిలు వివరంగా తెలియ చేసి అనుమానాలు,సందేహాలు నివృత్తి చేశారు. దరఖాస్తులు అందరికి ఉచితంగా అంద చేయడం జరుగుతుందని, దరఖాస్తులు కరెక్ట్‌గా నింపేలా వెరిఫై చేసి అవగాహన కలిగించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో వక్తల పిలుపు
- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా యాత్ర



నవతెలంగాణ-నల్గొండటౌన్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పట్టణ ప్రాంత కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్బిఐ ఏజీఎం అలేముద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాలకు భరోసా ఇస్తాయని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పం అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత సంకల్ప యాత్ర మొదలు పెట్టారని తెలిపారు. పీఎం జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, పీఎం కిసాన్, పీఎం అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్, జిల్లా డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రజాపాలన గ్రామసభలు

నవతెలంగాణ-కేతెపల్లి

నేటి నుండి కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించనున్నామని మండల అభివృద్ధి అధికారి పై హరికృష్ణ చెప్పారు. కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు రెండు టీములుగా ఏర్పడి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నామని చెప్పారు. మొదటి టీమ్ అధికారులు ఎస్ మధుసూదన్ రెడ్డి తాసిల్దార్ కేతపల్లి, మరియు సంపత్ కుమార్ ఏ ఈ పి ఆర్. రెండో టీం లో పై హరికృష్ణ మండల అభివృద్ధి అధికారి మరియు డి మౌనిక ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈనెల 28న కొత్తపేట ఉదయం, 29న కొప్పోలు ఉదయం, 30 భీమారం ఉదయం, చెరుకుపల్లి. జనవరి 2 న ఉదయం, జనవరి 3 ఇనుపాముల ఉదయం, జనవరి 4 తుంగతుర్తి ఉదయం, జనవరి 5న కొండ కింది గూడెం ఉదయం, జనవరి 6 చీకటి గూడెం ఉదయం, బండపాలెం మధ్యాహ్నం, ఈనెల 28న ఉప్పలపాడు ఉదయం, 29న కాసనగోడు ఉదయం, 30న బొప్పారం ఉదయం, జనవరి రెండున గుడివాడ ఉదయం, జనవరి మూడున కొర్లపాడు ఉదయం, జనవరి 4న కేతపల్లి ఉదయం, జనవరి 5న ఇప్పల గూడెం ఉదయం సమయంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రజలు తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు.

28 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పరిపాలనలో భాగంగా మహాలక్ష్మి పథకం రైతుభరోసా, గృహలక్ష్మిఇందిరమ్మఇళ్లు, చేయూత పథకంలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఆయా వార్డుల పరిధిలోని ముఖ్యకేంద్రాలలో ఈ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.ఈ నెల 31న, జనవరి ఒకటో తేదీలతో తప్ప మిగతా అన్ని రోజులలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.ప్రజలు ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శోభారాణి కోరారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, గృహజ్యోతి వంటి సంక్షేమ పథకాలపై గ్రామసభలో చర్చించి నిజమైన అర్హులకు సంక్షేమపథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.సర్పంచులు, ప్రజాప్రతినిధులు ప్రజలంతా పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.